ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 14.06.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ యూజీ పరీక్షలో అవకతవకలు , ప్రశ్నాపత్రం లీకేజీ మొదలైన ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రం, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ స్పందన కోరింది.
2. ప్రతి జిల్లా కేంద్రంలో 100 బెడ్స్ ఉన్న ప్రతి హాస్పిటల్ కి ఒక బ్లడ్ బ్యాంక్ ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రవాణా , బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
3. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నిర్వహణ మెరుగుపరిచేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు థర్డ్ ఐ డ్రోన్ ఆధునిక పరిజ్ఞానాన్ని అమల్లోకి తెచ్చారు.
4. ఆషాడ మాసం ప్రారంభంతో గోల్కొండ బోనాల ఉత్సవాలు జులై 7వ తేదీ మొదటి ఆదివారం నాడు ప్రారంభమవుతాయి.

**NEET:** నీట్ యూజీ పరీక్షలో అవకతవకలు ప్రశ్నాపత్రం లీకేజ్ మొదలైన ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈరోజు కేంద్రం , జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ స్పందన కోరింది. జస్టిస్ విక్రమ్ నాథ్ , జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన వెకేషన్ ధర్మసనం ఈరోజు ఇందుకు సంబంధించిన ప్రజాహిత పిటిషన్ పై విచారణ జరిపింది. రెండు వారాల్లో తమ స్పందన తెలియజేయవలసిందిగా సిబిఐనీ , బీహార్ ప్రభుత్వాన్ని కూడా కోర్టు ఆదేశించింది. జులై 8వ తేదీన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి ఈ ప్రజాహిత పిటిషన్ పై విచారణ చేపడతామని సుప్రీంకోర్టు తెలిపింది. నీట్ యుజి వివాదానికి సంబంధించి వివిధ

హైకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులు అన్నిటిని కూడా సుప్రీంకోర్టుకే బదిలీ చేయాలని కోరుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ప్రైవేట్ పక్షాలకు నోటీస్ జారీ చేసింది.

KHARGE: నీట్ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు . నీట్ పరీక్షలో కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ ఆయన ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని దుర్వినియోగపరిచిందని , మార్కులు , ర్యాంకులను రిగ్గింగ్ చేసిందని ఆరోపించారు . ప్రభుత్వం 24 లక్షల మంది యువజనుల ఆశలను సర్వనాశనం చేసిందని అంటూ మల్లికార్జున్ గారికి అనేక ప్రశ్నలు లేవనెత్తారు.

**BLOOD:** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో రాజ్ భవన్ ఆధ్వర్యంలో ఈరోజు రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్త దాతలను అభినందించి , వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రపంచ రక్త దానం దినోత్సవం సదర్భంగా మాట్లాడుతూ , ప్రభుత్వంతో మాట్లాడి ప్రతి జిల్లా కేంద్రంలో 100 పడకలు ఉన్న ప్రతి హాస్పిటల్ కి ఒక బ్లడ్ బ్యాంక్ ఉండేలా కృషి చేస్తామన్నారు. దీనివల్ల అందరికీ రక్తం అందుబాటులో ఉండటంతో పాటు, రక్తదానంపై ప్రజలకు అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వారు రెడ్ క్రాస్ వాహనాలకు రవాణా శాఖ తరుపున పన్నులు మినహాయింపు ఇవ్వాలని వినతి పత్రం అందించగా, సానుకూలంగా స్పందించి దీనిపై సాధ్యాసాధ్యాలు పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**JANGAON:**

రక్తదానం ప్రాణదానంతో సమానమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. ఈరోజు జిల్లాలోని లింగాల ఘనపురం మండలం కళ్లెం గ్రామంలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పారంభించిన సందర్భంగా మాట్లాడారు. బ్లడ్

బ్యాంకుల్లో తగిన నిల్వలు ఉండేలా చూసే బాధ్యత అందరి మీద ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను అభినందించడమె కాకుండా శాలువాతో సత్కరించి , ప్రశంసా పత్రాలను అందజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి జిల్లా ఆస్పత్రిలో రక్త నిల్వలను పెంచుకోవాలని , ఆస్పత్రి బ్లడ్ బ్యాంకును మరింత బలోపేతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ఉదయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని , జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని , రక్తదానం చేయడం ద్వారా మరొకరికి మేలు చేసిన వారవుతారని తెలిపారు.

పిటిసి – జనగాం/ నాగర్ కర్నూల్

EPFO: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థలో సంస్కరణలపై ఈరోజు ఒక సమీక్ష సమావేశం జరిగింది. కేంద్ర కార్మిక శాఖ కార్యదర్శి సునీత దావరా అధ్యక్షతన జరిగిన ఈ సమీక్ష సమావేశంలో సామాజిక భద్రతను మరింత విస్తరించవలసిన అవసరం గురించి జీవనంలో వెసులుబాటు వ్యాపారంలో వెసులుబాటు పెంచేందుకు కొత్త చర్యలు తీసుకోవడం గురించి చర్చించారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఈ విషయం తెలియజేస్తూ అనారోగ్యం , విద్యా, వివాహం, ఇళ్ల నిర్మాణం , వంటి అవసరాలకు లక్ష రూపాయల వరకు అడ్వాన్స్ ను ఆటోమేటిక్గా సెటిల్ చేసేందుకు చర్యలు తీసుకున్నామని , దీనివల్ల ప్రావిడెంట్ ఫండ్ క్లెయిమ్ లు వేగవంతంగా పరిష్కారం అవుతాయని చెప్పారు. ఆటో పద్దతిలో ఇంత వరకు 25 లక్షలకు పైగా అడ్వాన్స్ క్లెయిమ్ లను పరిష్కరించామని ఇంత వరకు అనారోగ్యానికి సంబంధించిన పరిష్కారం జరిగిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఎన్.ఎస్.డి

**GRADUCATION CEREMONY:** హైదరాబాద్ సమీపంలోనే దుండిగల్లో ఎయిర్ ఫోర్స్ అకాడమీలో రేపు కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పెరేడ్ జరుగుతుంది . వైమానిక దళ ప్రధాన అధికారి చీఫ్ మార్షల్ VKR చౌదరి PARADE ను తిలకిస్తారు. ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ విభాగాల్లో 200 మందికి పైగా క్యాడెట్లకు రేపు రాష్ట్రపతి ఆదేశాలతో దళంలోకి ప్రవేశపెడతారు . ఈ సందర్భంగా ఫ్లైట్ క్యాడట్లకు , భారత్ నౌకాదళం , తీరప్రాంత రక్షక దళం అధికారులకు , శిక్షణ పూర్తి చేసుకున్న మిత్ర దేశాలకి చెందిన అధికారులకు వింగ్స్ ప్రధానం చేస్తారు.

---MSL

BJP: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు తెలంగాణ బిజెపి ఇంచార్జ్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ ని కలుసుకుని లోక్సభ ఎన్నికల అనంతరం తెలంగాణలో ప్రస్తుత పరిస్థితి గురించి చర్చించారు. భారతీయ జనతా పార్టీకి కొత్తగా ప్రజల మద్దతు వచ్చిందనీ అందువల్ల లోక్సభ ఎన్నికల్లో మరో నాలుగు స్థానాలను గెలుచుకుందని ఆయన అన్నారు. ఇద్దరు నాయకులు అరగంట పాటు జరిపిన సమావేశంలో రాష్ట్రంలో బిజెపిని పటిష్టపరిచే విషయం గురించి చర్చించారు. బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా నేలకొరిగిందని, కాంగ్రెస్ పార్టీ కూడా నిస్సహాయ పరిస్థితుల్లో ఉండడంతో భారతీయ జనతా పార్టీకి రానున్న రోజుల్లో తెలంగాణలో మార్గం సుగమం అవుతుందనీ తరుణ్ చుగ్ అన్నారు.

డెస్క్

**<u>BREAK</u>**

**THIRD EYE:** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నిర్వహణ మెరుగుపరచేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు థర్డ్ ఐ డ్రోన్ ఆధునిక పరిజనాన్ని అమల్లోకి తెచ్చారు. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ తో కలిసి ఈ అత్యాధునిక సాంకేతికతను అమలు చేస్తునారానీ దీనివల్ల ఈ ప్రాంతంలో ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగవుతుంద ని ఒక ప్రకటన లో

తెలియజేసింది. దీనివల్ల ఎప్పటికప్పుడు ట్రాఫిక్ వాహనాల రాకపోకలు , సంబంధిత అంశాల పర్యవేక్షణ ద్వారా ట్రాఫిక్ పోలీస్ బృందాలు అతి వేగంపై జోక్యం చేసుకుని మరింత సజావుగా , నిరాటంకంగా వాహనాల రాకపోకలు జరిగేలాగా చర్యలు తీసుకోగలుగుతారు . ట్రాఫిక్ నిర్వహణ, వ్యూహాలను గరిష్ట స్థాయిలో అమలు చేసేందుకు , దానివల్ల రోడ్డు భద్రత సమర్థత పెంచేందుకు సైబరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వీలు కలుగుతుందని ఒక ప్రకటనలో తెలియచేశారు.

పిఎన్

**PSYCHATRIC:** నిజామాబాద్‌లో ఈనెల 22, 23 తేదీల్లో 'అడిక్షన్ సైకియాట్రీ'పై జాతీయ సదస్సు జరగనుంది. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ విభాగం రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సు బ్రోచర్‌ను రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈరోజు హైదరాబాద్‌లో ఆవిష్కరించారు.

**BONALU:** ఆషాడమాసం ప్రారంభంతో గోల్కొండ బోనాలు ఉత్సవాలు జులై 7వ తేదీ మొదటి ఆదివారం నాడు ప్రారంభమవుతాయి . గోల్కొండ కోటలో ఉన్న జగదాంబికా ఎల్లమ్మ తల్లి ఆలయంలో పండుగ ప్రారంభమవుతుంది . ఈ పండుగను జరుపుకునేందుకు వందలాది మంది ఆరోజు గోల్కొండ కోట సందర్శిస్తారు . గోల్కొండ ఆలయంలో బోనాలు , ఉత్సవాలు 9 రోజులు పాటు జరుగుతాయి . గోల్కొండ బోనాలు అనంతరం బోనాల పండుగ సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలోనూ . హైదరాబాద్ నగరంలో లాల్ దర్వాజా మహంకాళి ఆలయంలోనూ కొనసాగుతుంది.

పిఎన్

**BADI BATA:** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జయశంకర్ బడిబాట కార్యక్రమంలో గద్వాల్ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సరిత పాల్గొన్నారు . కొత్తపల్లి గ్రామంలో ఈరోజు జరిగింది .

తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని కోసం మంచి పునాది వేయడం అవసరమని సందర్భంగా చెప్పారు.

**MANCHEIRAL:** మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న ఒక భవంతి కూలిపోవడంతో ముగ్గురు కార్మికులు మరణించిన నేపథ్యంలో భవన నిర్మాణానికి ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాహుల్ అధికారులను ఆదేశించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మునిసిపల్ కమిషనర్ ఏ మారుతి ప్రసాద్ కు ఆదేశాలు జారీ చేశారు.

పిటిసి, మంచిర్యాల

**SIRCILLA:** వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలు జారీ చేశారు. సీజనల్ వ్యాధులను నియంత్రణకు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో సైతం ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్పేర్కొన్నారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**JANGAON 1:** వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులపై యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టి అవగాహన పరచాల్సిన అవసరం ఉందని జనగామ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. ఈ గ్రామపంచాయతీ స్థాయిలో కార్యదర్శులకు ప్రత్యేక అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పిటిసి, జనగాం

**JAGITIAL:** ప్రకృతి వైపరీత్యాల సంభవానికి ముందే రక్షణ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. కలక్టరేట్ లోని సమావేశ

మందిరంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై వివిధ జిల్లా , మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా జిల్లాలో గోదావరి నది పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

పిటిసి, జగిత్యాల

**SANGAREDDY:** గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు ప్రిలిమ్స్ , మెయిన్స్, ఇంటర్వ్యూలకు రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఎస్సీ , ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి యం. ఫిరంగి తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షలు మించరాదన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**PEDDAPALLI:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణి చేశారు.

పిటిసి, పెద్దపల్లి

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 14th JUNE, 2024**

**SDP: HR** **PAGE NO: 01**

**SC-NEET**: The Supreme Court today sought responses from the Centre and the National Testing Agency (NTA) on a plea seeking a CBI probe into allegations of question paper leak and other irregularities in the NEET-UG examination.A vacation bench of justices Vikram Nath and Sandeep Mehta hearing a PIL, also sought responses from the Central Bureau of Investigation (CBI) and Bihar

government within two weeks. It said the PIL will also be taken up with other pending ones on July 8. Apex Court also issued notices to private parties on a plea of National Testing Agency seeking transfer of cases pending in various high courts on NEET-UG row to top court to avoid multiplicity of litigation. NSD 9

**HAJ PILGRIMAGE:** About two million pilgrims from across the world are converging at Mina in Saudi Arabia as the annual five day Haj pilgrimage began today. More than one lakh 75 thousand pilgrims from India are participating in the pilgrimage. Out of these, one lakh 40 thousand twenty pilgrims have reached there through Haj Committee of India. The highest number of five thousand Indian women pilgrims will perform Haj without Mehram or male guardian this year. The pilgrims began their journey from holy city of Mecca to assemble in Mina. They will spend the night there and move towards plains of Arafat at dawn tomorrow for the day's main ritual of Haj, reciting prayers. NSD (ONLYFOR URDU) 9

**GRADUATION CEREMONY:** Chief of the Air Staff, Air Chief Marshal VR Chaudhari will be reviewing the Combined Graduation Parade at the Air Force Academy in Dundigal tomorrow morning. Over 200 flight cadets of Flying and Ground duty branches will be conferred President's Commission on the occasion. During the ceremony, 'Wings' will be presented to the Flight Cadets, officers of Indian Navy, Indian Coast Guard, and officers from friendly foreign countries who completed the training. ---MSL 7

**PSYCHIATRY:** A national conference on 'addiction psychiatry' will be held on 22nd and 23rd of this month in Nizamabad. Telangana chapter of the Indian Psychiatric Society is holding the two-day conference. State Health and Family Welfare Minister Damodara Rajanarasimha unveiled its broacher today in Hyderabad. Speaking on the occasion, the minister said the aim of the conference is to create awareness among youth against drugs and addition. ------MSL 6



**BONALU:** The Golconda Bonalu festival will commence on July 7 on the 1st Sunday following Telugu month of Ashadam. Festivities will begin at Jagadambika Yellamma Talli temple in the Golconda Fort. Hundreds of devotees flock to the fort to partake in this unique regional celebration. At the Golconda temple, the Bonalu festival lasts for nine days. Following the Golconda Bonalu, the festival continues with Secunderabad Ujjaini Mahankali Bonalu and Lal Darwaja Mahankali Bonalu in Hyderabad city. PN 7

**THIRD EYE:** Cyberabad Traffic Police in partnership with Society for Cyberabad Security Council (SCSC) today announced deployment of Third Eye Traffic Monitoring Drone capability. This cutting-edge unmanned aerial surveillance vehicle (UASV) sets in motion a significant stride towards enhanced traffic management system in the region, the police traffic said. The Third Eye Traffic Monitoring Drone will enable real-time updates of traffic flow and related issues, allowing Traffic Police teams to address them rapidly and ensure smoother commute for road users. Third Eye will optimize traffic management strategies, ultimately contributing to improved road safety and efficiency across Cyberabad Police Limits, a press release said.PN 10

**BJP:** Union Minister of State for Home Bandi Sanjay Kumar today called on BJP National General Secretary Tarun Chugh, who is the party in charge of Telengana, and discussed the current situation in Telengana after the outcome of the Lok Sabha results. During the meeting, Chugh said after BJP registered an impressive increase in the vote bank in Telengana winning four Lok Sabha seats there was a new upsurge in favour of the BJP in Telengana. Both leaders held a meeting for more than half an hour, discussing ways to increase the strength of BJP in the State. Chugh said BRS is decimated and the Congress is on the back foot signalling a clear way for the BJP in Telangana in the days to come'. DESK 9

**TGPSC:** The Telangana Public Service Commission (TGPSC) today announced an edit option facility for candidates who applied for the Group-II services recruitment. The edit option will be available on the Commission's website https://www.tspsc.gov.in from 10 am on June 16 to 5 pm on June 20. Candidates have been asked to check every entry made in the online application for correctness and carry out corrections wherever required. PN 6



**BADI BATA**: Gadwal ZP Chairperson Saritha participated in the professer Jaya Shankar Badi Bata program initiated by the State Government. The event was held at Kothapalli village Saritha encouraged parents to enrol their children in government schools, emphasizing the importance of providing a solid educational foundation for their future. Senior Congress leaders along with officials DEO Indira, MEO Suresh, school complex headmaster Venkata Narsaiah were also present at the program. PTC/GWL 7

**WEATHER:** Heavy Rainfall occurred at isolated places in Vikarabad district of Telangana today. Lightning and Gusty winds very likely to occur at isolated places in many districts of Telangana. Lightning and Gusty winds ery likely to occur at isolated places in the districts Nizamabad, Nalgonda, Suryapet, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal of Telangana in next 48 hours. Pn 5

**EPFO:** Union Labour Secretary Sumita Dawra has chaired a review meeting on reforms in the Employees Provident Fund Organisation (EPFO). Ministry of Labour and Employment said in a release that the review meeting highlighted the need of the expansion of social security and new initiatives for ease of living and ease of business. The Ministry informed that auto settlement of advances upto 01 Lakh for illness, education, marriage and housing has been implemented by EPFO for speedy disposal of claims. It added that about 25 Lakhs advance claims have been settled on auto mode along with more than 50 percent of the illness claims settled till now. The Ministry highlighted that this has increased claims settlement speed and large number of them are now being settled within 03 days. NSD 10

**MANCHERIAL:** Additional Collector (Local Bodies) B Rahul instructed officials of Mancherial municipality to cancel permission of an under-construction building in the wake of deaths of three daily wage earners. After inspecting the site of the accident, Rahul asked the municipal commissioner A Maruthi Prasad to cancel the permission of the building. He stated that action would be initiated against the responsible persons by conducting a probe into the incident. PTC/MNCL 6



**KHARGE:** Congress President Mallikarjun Kharge came down heavily on the Union government on the NEET issue today. Alleging a scam in the NEET examination, he said that the government has misused the National Testing Agency and has massively rigged the marks and ranks. In a tweet, Kharge raised questions over the government’s action saying that the government has crushed the aspirations of 24 lakh youth. X 6

**HEADLINES**

1. The Supreme Court today sought responses from the Centre and the National Testing Agency (NTA) on a plea seeking a CBI probe into allegations of question paper leak in the NEET-UG examination.
2. About two million pilgrims from across the world are converging at Mina in Saudi Arabia as the annual five day Haj pilgrimage begin today.
3. Employees Provident Fund Organisation to go for expansion of social security and new initiatives for ease of living and ease of business.
4. The Golconda Bonalu festival will commence on July 7, on the 1st Sunday following Telugu month of Ashadam.

**ORDER**

NEET – KHARGE - HAJ PILGRIMAGE – EPFO – GRADUCATION CEREMONY – BJP -

**BREAK**

THIRD EYE - PSYCHATRIC – BONALU – BADI BATA – WEATHER – MANCHEIRAL – TGPSC – OTHER ITEMS IF ANY…